## రిపోర్టర్లు కావలెను

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా
రిపోర్టర్లు కావలెను.

ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక

సంప్రదించండి
ఫోన్: 93910 89608



# ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రిక

సంపుటి: 2 | సంచిక: 358 | పేజీలు: 4 | వెల: రూ.3/- | శనివారం 5 ఏప్రిల్ 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి


# మెరుగైన విద్యావ్యవస్థ రూపకల్పనకు ప్రభుత్వం దృష్టి



### రూపకల్పనపై ప్రభుత్వం దృష్టి
### క్షేత్రస్థాయి పరిశీలనతో పాలసీ రూపొందించాలి
### మేధావులు, అధికారులు, ఎన్జీవోలత సమీక్ష
### కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సీఎం రేవంత్ సమీక్ష

హైదరాబాద్, ఏప్రిల్ 4 (ప్రభాత ఉదయం): తెలంగాణ రాష్ట్రంలో మెరుగైన విద్యావ్యవస్థ రూపకల్పనకు ప్రభుత్వం దృష్టి సారించింది. ఇందులో భాగంగా సమగ్ర విధాన పత్రం రూపొందించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విద్యా కమిషన్‌ను ఆదేశించారు. ఉత్తమ విద్యా వ్యవస్థ ఏర్పాటుకు ఎంత వ్యయమైనా వెనుకాడమని సీఎం తెలిపారు. మనకు ఉన్న వనరులు సద్వినియోగం చేసుకోవాలని, విద్యా వ్యవస్థలో తెలంగాణ అగ్రగామిగా ఉండేందుకు దోహదపడేలా సూచనలు, సలహాలు ఉండాలని సీఎం సూచించారు. క్షేత్ర స్థాయి పరిస్థితులకు అద్దం పట్టేలా విధానపత్రం ఉండాలని,అదే సమయంలో అది ఆచరణకు దూరంగా ఉండకుండా చూసుకోవాలని

..మిగతా 2లో



## హిందువుల రక్షణపై దృష్టి పెట్టండి

### బంగ్లా నేతకు ప్రధాని మోడీ హెచ్చరిక లాంటి సూచన

బ్యాంకాక్, ఏప్రిల్ 4 (ప్రభాత ఉదయం): బంగ్లాదేశ్‌లో హిందువుల రక్షణకు తక్షణ చర్యలు తీసుకోవాలని భారత్ కోరింది. ఈ మేరకు థాయిలాండ్ పర్యటనలో ఉన్న ప్రధాని మోడీ బంగ్లా తాత్కాలిక ప్రభుత్వాధినేత యూనస్‌తో భేటీలో నిర్మొహమాటంగా ఈ విషయం చెప్పారు. బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వాధినేతగా అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారి మహ్మద్ యూనస్, భారత ప్రధాని నరేంద్రమోడీతో భేటీ అయ్యారు. థాయ్‌లాండ్ బ్యాంకాక్‌లో 6వ బిమ్‌స్టెక్ శిఖరాగ్ర సమావేశంలో ఇరువురు నాయకులు సమావేశమయ్యారు. రెండు దేశాల మధ్య సానుకూల, నిర్మాణాత్మక సంబంధం అవసరారన్ని ప్రధాని మోడీ యూనస్‌కి తెలియజేశారు. అదే సమయంలో పర్యావరణాన్ని దెబ్బతీసే విధంగా మాట్లాడటాన్ని నివారించాలని కోరారని విదేశాంగ మంత్రి విక్రమ్ మిస్రీ విలేకరుల సమావేశంలో చెప్పారు. భారతదేశంలోని ఈశాన్య రాష్ట్రాల గురించి యూనస్ వ్యాఖ్యలు చేసిన కొన్ని రోజుల తర్వాత ప్రధాని మోడీ నుంచి యూనస్‌కి హెచ్చరిక లాంటి సూచన రావడం గమనార్హం. ఇటీవల ఈశాన్య రాష్ట్రాలలోకి విరి ప్రభావాన్ని విస్తరించాలని చైనాను యూనస్ కోరుతున్న వ్యాఖ్యలు వైరల్‌గా మారాయి. యూనస్ తీరుపై భారత్ తీవ్ర ఆగ్రహం

..మిగతా 2లో

## సన్నబియ్యం పథకానికి అనూహ్య స్పందన



హైదరాబాద్, ఏప్రిల్ 4 (ప్రభాత ఉదయం): సన్నబియ్యం పంపిణీ చరిత్రాత్మక నిర్ణయమని తెలంగాణ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. పేదలను ఆదుకునేలా దీనిని ప్రవేశ పెట్టామని అన్నారు. ఏరాష్ట్రం కూడా ఇలాంటి నినర్ణయం తీసుకోలేదన్నారు. ఈ పథకానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తోందన్నారు. దాదాపు 80 శాతం మంది పేదలు లబ్ధి పొందనున్నట్లు- తెలిపారు. కలెక్టర్లు, ప్రజాప్రతినిధులతో శు క్రవారం మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సన్నబియ్యం పంపిణీపై సమీక్షించారు. లబ్ధిదారుల ఇళ్లల్లో ప్రజాప్రతినిధులు భోజనం చేయాలన్నారు. శ్రీరామనవమి రోజున భద్రాచలంలో ఓ లబ్ధిదారుడి ఇంట్లో సీఎం భోజనం చేయనున్నట్లు- తెలిపారు. పంపిణీలో అవకతవకలకు ఆస్కారం ఉండొద్దని, తేడా జరిగితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రజాప్రతినిధులంతా రేషన్ దుకాణాలను సందర్శించాలని కోరారు.



## గ్రూప్-1 నియామకాలకు లైన్‌క్లీయర్

### జీవో 29ను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్ కొట్టివేత

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4 (ప్రభాత ఉదయం): గ్రూప్-1 నియామకాలుకు లైన్‌క్లీయర్ అయ్యింది. తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన జీవో 29 చెల్లుబాటుపై దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. జీవో 29 చెల్లుబాటును సవాల్ చేస్తూ గ్రూప్ 1 అభ్యర్థులు సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. దీనిపై తాజాగా విచారణ చేపట్టిన న్యాయస్థానం పిటిషన్‌ను కొట్టివేసింది. దివ్యాంగుల

..మిగతా 2లో

## రేషన్ కార్డుదారులకు కేంద్రం శుభవార్త

### ఈ-కేవైసీ గడువు ఏప్రిల్ 30 వరకు పొడిగింపు




హైదరాబాద్, ఏప్రిల్ 4 (ప్రభాత ఉదయం): రేషన్ కార్డుదారులకు కేంద్రం గుడ్ న్యూస్ చెప్పింది. రేషన్ కార్డుదారుల కోసం ఇకెవైసి ఈ పక్రియ గడువును మళ్లీ పొడిగించింది. ఈ ఏడాది ఏప్రిల్ 30వ తేదీ వరకు దీనిని పొడిగించినట్లు- ప్రకటించింది. అసలు అయితే మార్చి 31వ తేదీ వరకు ఈ గడువు విధించిన సంగతి తెలిసిందే. జాతీయ ఆహార భద్రతా చట్టం (కఎ÷ూఅ) కింద లబ్ధిదారులకు సబ్సిడీ పంపిణీలో పారదర్శకతను నిర్ధారించడం..అలాగే అర్హత లేని వ్యక్తుల దుర్వినియోగాన్ని నివారించడం కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ పొడిగింపు వల్ల ఇప్పటి వరకు పూర్తి చేయని రేషన్ కార్డుదారులు ఏప్రిల్ 30 వరకు ఈ పక్రియను పూర్తి చేసుకోవచ్చునని సూచించింది. అధికారులు సైతం ఈ అవకాశాన్ని

..మిగతా 2లో

## ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నేతలతో కేసీఆర్ భేటీ

### రజతోత్సవ సభ ఏర్పాటు.. కార్యక్రమాలపై దిశానిర్దేశం

హైదరాబాద్, ఏప్రిల్ 4 (ప్రభాత ఉదయం): హైదరాబాద్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల నేతలతో మాజీ సీఎం , బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ సమావేశం అయ్యారు. ఎర్రవల్లిలోని తన నివాసంలో బీఆర్‌ఎస్ నేతలతో ఆయన భేటీ అయ్యారు. రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిస్థితులు, పార్టీ రజతోత్సవ కార్యక్రమాలపై బీఆర్‌ఎస్ నేతలతో చర్చించారు. వరంగల్‌లో ఏర్పాటు చేయబోయే మహాసభకు సంబంధించి బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు, కార్యకర్తలకు కేసీఆర్

..మిగతా 2లో



## వక్ఫ్ బిల్లు ఆమోదంపై ప్రధాని హర్షం

### చారిత్రాత్మక మలుపు అని పేర్కొన్న మోడీ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4 (ప్రభాత ఉదయం): వక్ఫ్ సవరణ బిల్లు-2025 ఎట్టకేలకు పార్లమెంటు ఆమోదం పొందడంతో ప్రధాని మోడీ హర్షం వ్యక్తం చేశారు. ఇది చారిత్రక ఆవశ్యకత ఉన్న బిల్లు అని తెలిపారు. దేశవ్యాప్తంగా విస్తృత చర్చతో పాటు-అధికార, విపక్షాల మధ్య తీవ్ర వాగ్వాదాల నడుమ ఉభయ సభలు ఈ బిల్లును ఆమోదించాయి. తొలుత బుధవారం సుదీర్ఘ చర్చ అనంతరం లోక్‌సభ ఆమోదించగా, గురువారం కూడా రాజ్యసభలో 12 గంటల పాటు చర్చించిన తరవాత బిల్లు ఆమోదం పొందింది. దీనిపై తాజాగా ప్రధాని మోదీ స్పందించారు. ఇదో చరిత్రాత్మక మలుపు అని హర్షం వ్యక్తంచేశారు. కొన్ని దశాబ్దాలుగా వక్ఫ్ వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం లోపించిందని పేర్కొన్న ఆయన.. తాజా బిల్లుతో ఇన్నాళ్లూ అట్టడుగున ఉండిపోయిన వర్గాలకు మేలు చేకూరుతుందని వ్యాఖ్యానించారు. వారి గళం వినిపించే అవకాశం దక్కుతుందని పేర్కొన్నారు. గత కొన్ని దశాబ్దాలుగా వక్ఫ్ వ్యవస్థలో జవాబుదారీతనం, పారదర్శకత

..మిగతా 2లో



# మెరుగైన విద్యావ్యవస్థ రూపకల్పనకు ప్రభుత్వం దృష్టి

మొదటి పేజీ తరువాయి...

సీఎం హితవు పలికారు.ప్రస్తుత విద్యా వ్యవస్థలో లోపాలు.. తీసుకురావల్సిన సంస్కరణలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కమాండ్ కంట్రోల్ రూమ్‌లో శుక్రవారం సమీక్ష నిర్వహించారు. విద్యా రంగానికి తమ ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యత, ఉపాధ్యాయుల నియామకం, అమ్మ ఆదర్శ కమిటీలు, పుస్తకాలు, యూనిఫాంల పంపిణీతో పాటు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్స్ స్కూళ్లు, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీల నిర్మాణాన్ని ముఖ్యమంత్రి వివరించారు. ప్రాథమిక దశలో అందే విద్యతోనే పునాది బలపడుతుందని.. ప్రాథమిక విద్యను బలోపేతం చేస్తే ఉన్నత చదువుల్లో విద్యార్థులు మరింత మెరుగ్గా రాణించగలరని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా ప్రాథమిక విద్య స్థాయిలో ఎలాంటి సంస్కరణలు అవసరమన్న అంశంపై చర్చించారు. జీవన ప్రమాణాలు పెంచే విధంగా విద్యావిధానం ఉండాలని అధికారులకు సూచించారు. భాషతోపాటు–, విద్యార్థుల్లో విషయ పరిజ్ఞానం పెరిగేలా ఈ పాలసీ ఉండాలన్నారు. ఉత్తమ విద్యా వ్యవస్థ కోసం ఎంత ఖర్చయినా కాంగ్రెస్ ప్రభుత్వం వెనకాడబోదన్నారు. అంగన్‌వాడీలు, ప్రాథమిక పాఠశాల స్థాయిలో తీసుకురావల్సిన మార్పులపై సమాజంలోని వివిధ సంఘాలు, ప్రముఖులతో చర్చించి మెరుగైన విధాన పత్రం రూపొందించాలని సీఎం సూచించారు. వివిధ రాష్ట్రాల్లోని పర్యటనలు, ఆయా రాష్ట్రాలు, ఇతర దేశాల్లో ప్రాథమిక విద్యలో అనుసరిస్తున్న విధానాలను విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళీ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. 1960 దశకం నుంచి ప్రస్తుతం వరకు విద్యా వ్యవస్థలోని తీసుకువచ్చిన పలు సంస్కరణలు క్రమేణా విద్యార్థుల సృజనాత్మక శక్తి, ఆలోచనా ధోరణిని ఎలా హరించి వేశాయో ఫౌండేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జయప్రకాశ్ నారాయణ వివరించారు. విద్యా వ్యవస్థలో మార్పులకు పరీక్షల విధానం, పాఠశాలల్లో తనిఖీలు, జీవన నైపుణ్యాల పెంపునకు తీసుకోవాల్సిన చర్యలను ఆయన సూచించారు. సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు కేశవరావు, శ్రీనివాసరాజు, ముఖ్యమంత్రి కార్యదర్శి మాణిక్ రాజ్, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా, ప్రాథమిక విద్యా శాఖ డైరెక్టర్ నరసింహారెడ్డి, విద్యా కమిషన్ సభ్యులు ప్రొఫెసర్ పి.ఎల్.విశ్వేశ్వర్‌రావు, చారకొండ వెంకటేష్, కె.జ్యోత్స్న శివారెడ్డి, పలు ఎన్జీవోల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న విశ్రాంత ఐఏఎస్ అధికారి జయప్రకాశ్ నారాయణ పలు కీలక సూచనలు చేశారు. విద్యా వ్యవస్థలో 1960 నుంచి చోటు– చేసుకున్న మార్పులు ఏవిధంగా నష్టం కలిగించాయో వివరించారు. బోధన ప్రమాణాలు ఏవిధంగా ఉండాలన్న దానిపై పలు సూచనలు చేశారు. ఆయనతోపాటు– సీనియర్ నేత కె.కేశవరావు కూడా కొన్ని సూచలను చేశారు. వీటన్నింటినీ క్రోడీకరిస్తూ



ఆచరణయోగ్యమైన పాలసీని తయారు చేయాలని సీఎం విద్యాశాఖను ఆదేశించారు.



## హిందువుల రక్షణపై దృష్టి పెట్టండి

మొదటి పేజీ తరువాయి...

వ్యక్తం చేసింది. తాజాగా, మోడీ–యూనస్ భేటీలో బంగ్లాదేశ్‌తో ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడానికి భారత్ నిబద్ధతను ప్రధాని మోడీ పునరుద్ఘాటించారు. గతేడాది షేక్ హసీనా పదవి నుంచి దిగిపోయినప్పటి నుంచి రెండు దేశాల మధ్య సంబంధాలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. బంగ్లాదేశ్ వ్యాప్తంగా హిందువులు, ఇతర మైనారిటీలపై దాడులు జరిగాయి. ఈ దాడుల పట్ల భారత్ తన అభ్యంతరాన్ని బంగ్లాదేశ్‌కి తెలిపింది. దాడులను అడ్డుకోవాలని సూచించింది. ఈ భేటీలో ప్రజాస్వామ్య, స్థిరమైన, శాంతియుత, ప్రగతిశీల, సమ్మిళిత బంగ్లాదేశ్‌కు భారతదేశం మద్దతు ఇస్తుందని ప్రధాని మోదీ పునరుద్ఘాటించారు. బంగ్లాదేశ్‌తో సానుకూల మరియు నిర్మాణాత్మక సంబంధాన్ని ఏర్పరచుకోవాలనే భారతదేశం ఆకాంక్షను ప్రొఫెసర్ యూనస్ నొక్కిచెప్పారని మిస్రి అన్నారు. సరిహద్దు భద్రతపై ఇద్దరు నేతలు చర్చించారు. అక్రమ చొరబాటు–లను నిరోధించడానికి చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని ప్రధాని మోడీ చెప్పారు. బంగ్లాదేశ్‌లోని హిందువులు సహా మైనారిటీ–ల భద్రతపై ప్రధాని తన ఆందోళన వ్యక్తం చేసినట్లు– మిస్రీ వెల్లడిరచారు.



## వక్ఫ్ బిల్లు ఆమోదంపై ప్రధాని హర్షం

మొదటి పేజీ తరువాయి...

లోపించాయి. ముఖ్యంగా ముస్లిం మహిళలు, పేద ముస్లింల ప్రయోజనాలను దెబ్బతీసింది. ఇప్పుడు పార్లమెంట్‌లో ఆమోదం లభించడంతో వారి హక్కులకు భద్రత లభించినట్లయ్యింది. ఈ బిల్లుతో ఇప్పుడు సామాజిక న్యాయం జరిగే ఓ ఆధునిక యుగంలోకి మనం ప్రవేశిస్తున్నాం. ప్రతి పౌరుడి గౌరవానికి ప్రాధాన్యం ఇవ్వడానికి మేం కట్టు–బడి ఉన్నాం. ఇదే మార్గంలో పయనిస్తూ బలమైన, సమ్మిళిత భారత్‌ను కలిసి నిర్మిద్దామని ప్రధాని పిలుపునిచ్చారు. ప్రస్తుతం బిమ్‌స్టెక్ సదస్సు నిమిత్తం థాయ్‌లాండ్ పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ దీనిపై 'ఎక్స్' వేదికగా స్పందించారు. వక్ఫ్ సవరణ బిల్లు, ముసల్మాన్ వక్ఫ్ బిల్లుకు పార్లమెంట్ ఆమోదం తెలపడం ఓ చరిత్రాత్మక మలుపు అని పేర్కొన్నారు. సామాజిక,ఆర్థిక న్యాయం, పారదర్శకత, సమ్మిళిత వృద్ధి కోసం మన సమష్టి అన్వేషణలో ఓ కీలక ఘట్టం అని అభివర్ణించారు. ఇలాంటి చట్టాల బలోపేతం కోసం సహకరించిన కమిటీ సభ్యులు, చర్చల్లో పాల్గొన్న పార్లమెంట్ సభ్యులకు కృతజ్ఞతలుతెలిపారు. ఇందులో సవరణల కోసం పార్లమెంటరీ కమిటీకి తమ విలువైన సూచనలు పంపిన పౌరులకు ప్రత్యేక ధన్యవాదాలని ప్రధాని తన పోస్ట్‌లో పేర్కొన్నారు. సుదీర్ఘ చర్చ తర్వాత బుధవారం లోక్‌సభలో ఆమోదం పొందిన వక్ఫ్ బిల్లు, 'ముసల్మాన్ వక్ఫ్ (ఉపసంహర) బిల్లు'కు.. గురువారం రాజ్యసభ కూడా ఆమోదముద్ర వేసింది. ఇక, రాష్ట్రపతి సంతకం కోసం ఈ బిల్లులను ప్రభుత్వం పంపించనుంది. అక్కడ ఆమోదం పొందిన తర్వాత చట్టంగా మారనుంది. వక్ఫ్ బిల్లు పేరును...యూనిఫైడ్ వక్ఫ్ మేనేజ్‌మెంట్ ఎంపవర్‌మెంట్, ఎఫిషియెన్సీ అండ్ డెవలప్‌మెంట్ బిల్లుగా (ఉమీద్–యుఎంఈఈడీ)గా ప్రభుత్వం పేర్కొంది.



## ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నేతలతో కేసీఆర్ భేటీ

మొదటి పేజీ తరువాయి...

దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయట్లేదని.. హామీలు అమలు చేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని నేతలకు కేసీఆర్ చెప్పినట్టు తెలుస్తోంది. ప్రభుత్వ వైఫల్యాలని ఎప్పటికప్పుడూ ఎంగడుతూ..ప్రజలకు అండగా ఉండాలని బీఆర్ఎస్ నేతలకు అధినేత కేసీఆర్ తెలిపినట్టు సమాచారం. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వ్యవహారంపై కూడా బీఆర్ఎస్ నేతలతో కేసీఆర్ చర్చించినట్టు తెలుస్తోంది. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై సుప్రీంకోర్టు ఆదేశాలను బీఆర్ఎస్ నేతలు అధినేత కేసీఆర్‌కు దృష్టికి తీసుకెళ్లినట్టు సమాచారం. ఎమ్మెల్యేల అనర్హత అంశంపై కూడా బీఆర్ఎస్ నేతలతో కేసీఆర్ చర్చించినట్టు తెలుస్తోంది.

## వక్ఫ్ బిల్లుపై సుప్రీంను ఆశ్రయిస్తాం

### కాంగ్రెస్ నేత జైరామ్ రమేశ్ వెల్లడి



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 4 (ప్రభాత ఉదయం):** కేంద్రం ప్రవేశపెట్టిన వక్ఫ్ సవరణ బిల్లును ముందునుంచీ కాంగ్రెస్ వ్యతిరేకిస్తోంది. ఇది రాజ్యాంగంపై దాడిగా అభివర్ణించింది. ఈ క్రమంలో పార్లమెంటులో బిల్లుకు ఆమోదం లభించిన క్రమంలో తాజాగా దీనిపై కాంగ్రెస్ పార్టీ కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ బిల్లును తాము సుప్రీంకోర్టులో సవాల్ చేస్తామని ఆ పార్టీ సీనియర్ నేత జైరాం రమేశ్ పేర్కొన్నారు. ఈమేరకు ఆయన ఎక్స్ వేదికగా ఓ పోస్టు పెట్టారు. ఇండియా కూటమి అతిత్వరలో వక్ఫ్ సవరణ బిల్లును సుప్రీం కోర్టులో సవాల్ చేయనుంది. భారత రాజ్యాంగంలోని సూత్రాలు, నిబంధనలపై దాడి చేస్తున్న మోదీ ప్రభుత్వాన్ని మేం ప్రతిఘటిస్తూనే ఉంటామని ఆయన పేర్కొన్నారు. ఈసందర్భంగా సీఏఏ, ఆర్టీఐ, ఎన్నికల నియమాలపై గతంలో అత్యున్నత న్యాయస్థానంలో సవాల్ చేసిన విషయాన్ని రమేశ్ గుర్తుచేశారు. ప్రస్తుతం అవి విచారణలో ఉన్నాయని తెలిపారు. ఈ బిల్లును అటు సోనియా, రాహుల్ గాంధీ తీవ్రంగా వ్యతిరేకించారు. ఇది మైనార్టీలకు ముఖ్యంగా ముస్లింలకు వ్యతిరేకమైనది వాదించారు. వక్ఫ్ సవరణ బిల్లుపై బుధవారం లోక్‌సభలో 14 గంటలకు పైగా చర్చ జరిగింది. విపక్షాల ఆరోపణలు, అధికారపక్షం కౌంటర్లతో సభ వాడీవేడిగా సాగింది. అనంతరం ఓటింగ్ పక్రియ నిర్వహించగా బిల్లుకు అనుకూలంగా 288 మంది, వ్యతిరేకంగా 232 మంది సభ్యులు ఓటు వేశారు. 56 ఓట్ల తేడాతో ప్రతిపక్షాల అభ్యంతరాలు వీగిపోయాయి. గురువారం ఈ బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టగా.. అర్ధరాత్రి దాటే వరకూ దీనిపై విస్తృత చర్చ జరిగింది. అనంతరం జరిగిన ఓటింగ్‌లో ఈ బిల్లుకు అనుకూలంగా 128 మంది, వ్యతిరేకంగా 95 మంది సభ్యులు ఓటేశారు. ప్రతిపక్షాలు ప్రతిపాదించిన సవరణలు వీగిపోయాయి. ఇక, రాష్ట్రపతి సంతకం కోసం ఈ బిల్లులను ప్రభుత్వం పంపించనుంది. అక్కడ ఆమోదం పొందిన తర్వాత చట్టంగా మారనుంది.



## దేశమంతా హిందుత్వాన్ని చాటి చెప్పాలి

### చెన్నూరు బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఏతం శివకృష్ణ

### బీజేవైఎం నాయకుడి ఆధ్వర్యంలో హనుమాన్ మాలా దారులకు భీక్ష

చెన్నూర్, ఏప్రిల్ 04. (ప్రభాత ఉదయం) దేశమంతా హిందుత్వాన్ని చాటి చెప్పాలని చెన్నూరు బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఏతం శివకృష్ణ అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం రోజున చెన్నూర్ పట్టణ కేంద్రంలో హనుమాన్ దీక్షలో ఉన్న మాలాదారులకు బిక్ష ఏర్పాటు చేసి అన్నదానం నిర్వహించారు. ఇట్టి భీక్షలో దాదాపు 500 మంది స్వాములు బీక్ష కార్యక్రమానికి హాజరయ్యారని, స్వాములంతా కార్యక్రమానికి వచ్చి హిందువుల ఐక్యతను చూపారని, ఇదే తరహాలో దేశ అభివృద్ధిలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములై జాతి ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పాలని శివకృష్ణ పిలుపునిచ్చారు.



## రేషన్ కార్డుదారులకు కేంద్రం శుభవార్త

మొదటి పేజీ తరువాయి...

వినియోగించుకోవాలని సూచించింది. ఎందుకంటే మరోసారి గడువు పొడిగించే అవకాశం ఉండక పోవచ్చని వివరిస్తున్నారు. ।–ఔ౯ఈ పూర్తి చేయని వారి రేషన్ కార్డులు రద్దు కావచ్చునని స్పష్టం చేస్తుంది. దీని వల్ల ఉచిత రేషన్ సౌకర్యం కోల్పోయే ప్రమాదం ఉందని పేర్కొంది. ఈ విషయంలో అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం గత కొన్ని నెలలుగా ప్రచారం నిర్వహిస్తోంది. ।ఈ పక్రియను సులభంగా పూర్తి చేయడానికి రేషన్ షాపులు, ఆధార్ కేంద్రాలు లేదా ఆన్‌లైన్ పోర్టల్‌లను సంప్రదించవచ్చునని కేంద్రం స్పష్టమైన వివరణ ఇచ్చింది. మరోవైపు తెలంగాణ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. అందుకు గడువు సైతం విధించింది. ఈ గడువు పూర్తయిన వెంటనే.. ప్రభుత్వ సిబ్బంది విచారణ చేపట్టి.. అర్హులైన వారికి రేషన్ కార్డులు మంజురు చేయనున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పదేళ్ల పాటు– ఒక్క రేషన్ కార్డు సైతం మంజూరు చేయలేదంటూ ఇప్పటికే అధికార కాంగ్రెస్ పార్టీ నేతలు ఆరోపణలు గుప్పిస్తున్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన అందరికీ తెల్ల రేషన్ కార్డు మంజూరు చేస్తామని ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన హామీ ఇచ్చిన విషయం విదితమే.




## గ్రూప్-1 నియామకాలకు లైన్‌క్లియర్

మొదటి పేజీ తరువాయి...

రిజర్వేషన్లకు సంబంధించి 2022లో జారీ చేసిన జీవో 55కు సవరణ తీసుకొస్తూ ఫిబ్రవరి 8న తెలంగాణ ప్రభుత్వం జీవో 29ని జారీ చేసింది. దీనిని రద్దు చేయాలని కోరుతూ గ్రూప్–1 అభ్యర్థులు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తాజాగా పిటిషన్ కొట్టివేతతో గ్రూప్ 1 నియామకాలకు అడ్డంకి తొలగింది. ఇప్పటికే టీజీపీఎస్సీ గ్రూప్1 జనరల్ ర్యాంకింగ్ జాబితాను విడుదల చేసింది. త్వరలో 1:2 నిష్పత్తిలో సర్టిఫికెట్ల పరిశీలన చేయనుంది.

# నేడు భారత మాజీ ఉప ప్రధాని
# బాబు జగ్జీవన్ రాం జయంతి వేడుకలు


బాబు జగ్జీవన్ రాం


డీసీపీ చింతమనేని శ్రీనివాస్ కు ఆహ్వానం అందజేస్తున్న దళిత సంఘాల నాయకులు


ఆరాంఘర్ బాబు జగ్జీవన్ రాం విగ్రహం వద్ద ఏర్పాట్లు

బుద్వేల్,ఏప్రిల్ 4(ప్రభాత ఉదయం): భారత మాజీ ఉప ప్రధాని స్వర్గీయ బాబు జగ్జీవన్ రాం జయంతి వేడుకలను ఈ నెల 5వ తేదీన రాజేంద్రనగర్ సర్కిల్లో పెద్ద ఎత్తున నిర్వహించడానికి దళిత సంఘాల నాయకులు సన్నాహాలు చేస్తున్నారు. బాబు జగ్జీవన్ రాం, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎడ్లకాడి సూర్యం, దాసరి రమేశ్, కోశాధికారి మంగళారం శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో అరాంఘర్ బాబు జగ్జీవన్ రాం చౌరస్తా లో శనివారం ఉదయం 8గంటల నుంచి జయంతి వేడకలను ప్రారంభమౌతాయన్నారు. ఈ వేడుకలకు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పాటు దళిత నాయకులు, వివిధ పార్టీల నాయకులు హాజరౌతారన్నారు. ఈ సందర్భంగా కళాజాత బృందం చేత చైతన్య గీతాలు ఆలపించడం జరుగుతుందన్నారు. గురువారం రాజేంద్రనగర్ డీసీపీ చిం తమనేని శ్రీనివాస్, ఏసీపీ తుల శ్రీనివాస్, రాజేంద్రనగర్, మైలార్దేవుపల్లి, అత్తాపూర్ ఇన్స్పెక్టర్ లు క్యాస్ట్రో. నరేందర్, నాగేశ్వర్ రావు, రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేందర్ గౌడ్ లను అహ్వాన పత్రాలను అందజేశారు. ఆరాంఘర్ బాబు జగ్జీవన్ం చౌరస్తాలో శు క్రవారం శుక్రవారం నిర్వహించే జయంతి ఉత్సవాల నిర్వహణ ఏర్పాట్ల పై ట్రాఫిక్ పోలీసులతో జయంతి ఉత్సవాల కమిటీ ప్రతినిధులు పరిశీలన చేశారు.

**బుద్వేల్ బాబు జగ్జీవన్ రాం విగ్రహం వద్ద :**
బుద్వేల్లోని బాబు జగ్జీవన్రాం విగ్రహం ఆవరణలో దళిత సంఘాల నాయకులు, అరు ంధతీ సంక్షేమ సంఘం అధ్వర్యంలో బాబు జగ్జీవన్ రాం జయంతి వేడుకలను నిర్వహిం చనున్నట్లు అరుంధతీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కోరని ప్రసాద్ తెలిపారు. జయంతి వేడుకలకు ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్, కార్పొరేటర్లు పి.అర్చన, మోండ్ర సంగీత, తోకల శ్రీనివాస్ రెడ్డి, తహసీల్దార్ బి.రాములు, డిప్యూటీ కమిషనర్ కె.రవి కుమార్ హాజరౌతారన్నారు. దళితులు, వివిధ పార్టీల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.



## నేడు విద్యుత్ ఉందని ప్రాంతాలు

రాజేంద్రనగర్/బండ్లగూడ/నార్సింగి, ఏప్రిల్ 4(ప్రభాత ఉదయం) మైలార్ దేవ్పల్లి విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరల నిమిత్తం శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాస్ తెలిపారు. సాయిబాబా నగర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో శనివారం ఉదయం 10:30 నుండి 11 గంటల వరకు, గ్రీన్ విచ్ సబ్ స్టేషన్ పరిధిలోని రీగల్ గార్డెన్ విద్యుత్ పీటర్ పరిధిలో సాయంత్రం నాలుగు గంటల నుండి నాలుగున్నర వరకు సుభాన్ కాలనీ ఫేస్ -1, మిలాన్ కాలనీ, అన్మోల్ గార్డెన్, బండ్లగూడ విద్యుత్ ఫీడర్ పరిధిలో సాయంత్రం నాలుగు గంటల నుండి 4:30 వరకు అయేషా కాలనీ, అలీ నగర్, మహమ్మద్ నగర్, కింగ్స్ ఎవెన్యూ, యూసఫ్ గుల్ శాన్ కాలనీ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

**కాటేదాన్ సెక్షన్ లో...**
పాటేదాన్ విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరల నిమిత్తం శనివారం మధ్యాహ్నం 3:30 నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు దుర్గా నగర్, దుర్గా హిల్స్, టీఎన్జీవో కాలనీ, అయ్యప్ప స్వామి టెంపుల్, మైలార్దేవ్పల్లి కల్లు కాంపౌండ్, శాంతినగర్, గణేష్ నగర్, స్వప్న టాకీస్ ప్రాంతం, మధ్యాహ్నం మూడు గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు లక్ష్మి గూడ గ్రామం, హౌసింగ్ బోర్డ్ కాలనీ, రాజీవ్ గృహకల్ప, వాంబే కాలనీ, బృందావన్ కాలనీ, గణేష్ నగర్, టీఎన్జీవోస్ కాలనీ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ ప్రవీణ్ తెలిపారు.

**గగన్ పహాడ్ లో...**
గగన్ పహాడ్ విద్యుత్ సెక్షన్ పరిధిలో ఇందిరాగాంధీ హౌసింగ్ సొసైటీ విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలో శనివారం ఉదయం 11 గంటల నుండి 11:30 వరకు ఆప్కో కాలనీ, మధువన్ కాలనీ, పద్మశాలి పురం, శివాజీ నగర్ విద్యుత్ పీటర్ పరిధిలో ఉదయం 11 గంటల నుండి 11:30 వరకు పాయల్ ఫుడ్ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 10:30 నుండి 11 గంటల వరకు ఇందిరాగాంధీ హౌసింగ్ సొసైటీ పారిశ్రామిక ప్రాంతం, జలపల్లి ప్రాంతం లో విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని సెక్షన్ రవీందర్ తెలిపారు.

**హిమాయత్ సాగర్ సెక్షన్ పరిధిలో...**
హిమాయత్ సాగర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో శనివారం వివిధ మరమ్మత్రా నిమిత్తం ఉదయం 10 నుండి 11 గంటల వరకు స్నేహిత హిల్స్ విద్యుత్ ఫీడర్ పరిధిలో పి అండ్ టి కాలనీ, ఏ బి సి డి, స్పెషల్ బ్లాక్స్, కీర్తి రిచ్మండ్ విల్లాస్, మధ్యాహ్నం మూడు గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ఖాళీ మందిర్ విద్యుత్ పీటర్ పరిధిలో గల ప్రాంతాలైన ఇండస్ వ్యాలీ, సంజయ్ గాంధీ నగర్, భవాని కాలనీ, బైరాగి గూడ, సుబ్రహ్మణ్య కాలనీ, రంగారెడ్డి కాలనీ, దత్తాత్రేయ కాలనీ, వాల్మీకి ఆశ్రమం, శివపురి, గంధం గూడ గృహాలు, మధ్యాహ్నం మూడున్నర నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు హైదర్ షాకోట్ విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన వెంకటేశ్వర కాలనీ, డైమండ్ వ్యాలీ, ప్రశిష్ట నగర్, తిరుమల గార్డెన్, రాధా రియల్ డ్రెస్ ఫేస్ -2, పావని హార్మోని విల్లాస్, బచ్పన్ స్కూల్, ఆఫ్ పద్మశ్రీ హిల్స్ ప్రధాన రహదారి, పి అండ్ టి కాలనీ ఏ బి సి డి, స్పెషల్ బ్లాక్స్, మ్యాపులే టౌన్, విశ్వాస్ టౌన్ ప్రాంతాలలో సరఫరా నిలిపివేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ అమర్ సింగ్ తెలిపారు.

**కిస్మత్ పూర్...**
కిస్మత్ పూర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో శనివారం మధ్యాహ్నం రెండు గంటల నుండి 2:30 వరకు డాన్ బెస్కో విద్యుత్ ఫీడర్ పరిధిలో మిచెల్ పాలని, వినాయక నగర్, డీడీ కాలనీ, కాళీ మందిర్, ఎన్ ఎఫ్ సి కాలనీ, ఆదర్శనగర్, ఎక్సైజ్ అకాడమీ, అభ్యుదయ నగర్, అరుణోదయ నగర్, సంధ్యా నగర్, జి ఆర్ నగర్, మాచన్పల్లి ఎంక్లేవ్, ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు జన్నారం విద్యుత్ ఫిల్టర్ పరిధిలో గల ప్రాంతాలైన బ్యాంకు కాలనీ, గాయత్రి నగర్ యాదవ మిత్ర కాలనీ, భారతీ నగర్, విజయనగర్ కాలనీ, ఓల్డ్ గ్రామపంచాయతీ, పరిసర ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ ఏ మల్లేష్ రాజు తెలిపారు.

**నార్సింగి విద్యుత్ సెక్షన్ లో...**
నార్సింగి విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరమ్మత్తుల నిమిత్తం శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ మణికంఠ తెలిపారు. ఈ సెక్షన్ పరిధిలోని మార్కెట్ యాడ్ విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలో గల ప్రాంతాల%శ్రీశ్రీ% శనివారం ఉదయం 10 గంటల నుండి 11 గంటల వరకు, మధ్యాహ్నం మూడున్నర నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ఫెయిర్ ఫీల్డ్ కాలనీ, ఈవివి కాలనీ, పైనీరు కాలనీ, వెంకటేశ్వర కాలనీ, వివేకానంద విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 10 నుండి 11 గంటల వరకు నార్సింగి గ్రామం, నార్సింగి హైట్స్, క్యూబా కాలనీ, కాస్వ కాలనీ, వివేకానంద నగర్, బాలాజీ నగర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో శనివారం ఉదయం 10 నుండి 11 గంటల వరకు మంచిరేవుల, గ్రీన్ ల్యాండ్, జై హిందూ కాలనీ, న్యూ నార్సింగి విద్యుత్ ఫీడర్ పరిధిలో శనివారం ఉదయం 10:00 నుండి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు ఈ విద్యుత్ సరఫరా అంతరాయానికి సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.

**శివరాంపల్లి లో...**
శివరాంపల్లి విద్యుత్ సెక్షన్ పరిధిలో శనివారం ఉదయం 10:30 నుండి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ నవీన్ తెలిపారు. రిసెప్షన్ పరిధిలో సులేమాన్ నగర్, కాజా హోటల్, డైమండ్ సిటీ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆయన పేర్కొన్నారు విద్యుత్ వినియోగదారులు ఈ అంతరానికి సహకరించాలని ఆయన కోరారు.



## నేడు కరెంటు ఉండని ప్రాంతాలు

సులేమాన్ నగర్ 11కేవీ ఫీడర్ పరిధిలో విద్యుత్ మరమ్మత్తుల కారణంగా ఈ నెల 5వ తేదీన ఉదయం 10:30 గంటల నుంచి 11 గంటల వరకు కరెంటు సరఫరాలో అంతరాయం ఉంటుం దని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. అందులో భాగంగా సులేమాన్ నగర్, ఖాజా హోటల్, డైమండ్ సిటీ ప్రాంతాలలో కరెంటు సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు. ఈ అసౌకర్యానికి విద్యుత్ వినియోగదారులు సహకరించాలన్నారు.

**11కేవీ సాయిబాబానగర్ ఫీడర్ పరిధిలో.**
సాయిబాబానగర్ 11 కేవీ ఫీడర్ పరిధిలో ఈ నెల 5వ తేదీన ఉదయం 10:30 గంటల నుంచి 11 గంటల వరకు కరెంటు ఉండదన్నారు. రీగల్ గార్డెన్ ఫీడర్, బండ్లగూడ పరిధిలో మద్యాహ్నం 4 గంటల నుంచి 4:30 గంటల వరకు సుబాన్ కాలనీ పేజ్-1, మిలాన్ కాలనీ, అన్మోల్ గార్డెన్, ఆయేషా కాలనీ, అలీనగర్ అహ్మద్ నగర్, కింగ్స్ అవెన్యూ, యూసుఫ్ గుల్షన్ కాలనీ ప్రాంతాలలో కరెంటు ఉ ండ దన్నారు

**దుర్గానగర్ ఫీడర్ పరిధిలో....**
దుర్గానగర్ ఫీడర్ పరిధిలో మద్యాహ్నం 3:30 గంటల నుంచి నాలుగు గంటల వరకు దుర్గానగర్, దుర్గా హిల్స్, టీఎన్జీవోస్ కాలనీ, అయ్యప్ప స్వామీ టెంపుల్, మైలార్ దేవుపల్లి కల్లు కాంపౌండ్, శాంతినగర్, గణేష్ నగర్, స్వప్న థియోటర్ ప్రాంతాలలో కరెంటు ఉండదన్నారు.

**లక్ష్మీగూడ పీడర్ పరిధిలో...**
లక్ష్మీగూడ పీడర్ పరిధిలో మద్యాహ్నం 3 గంటల నుంచి 5 గంటల వరకు కరెంటు సరఫరాలో అంతరాయం ఉంటుందని అధికారులు తెలిపారు. లక్ష్మీగూడ బస్తీ, హౌ సింగ్ బోర్డు కాలనీ, రాజీవ్
గృహకల్ప, వాంబే కాలనీ, బృందావన్ కాలనీ, గణేశనగర్, టీఎన్ఆవోస్ కాలనీ, గణేశనగర్ ప్రాం తాలలో కరెంటు సరఫరా ఉండదన్నారు.

రాజేంద్రనగర్, ప్రభాత ఉదయం


బాధ్యతలు స్వీకరిస్తున్న రాజేంద్రనగర్ బార్ అసోసియేషన్ పాలక మండలి సభ్యులు


రాజేంద్రనగర్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బందయ్య కు సన్మానం

## బార్ అసోసియేషన్ పాలకవర్గ సభ్యుల బాధ్యతల స్వీకరణ

బుద్వేల్ ఏప్రిల్4(ప్రభాత ఉదయం) : రాజేంద్రనగర్ కోర్టులో పనిచేస్తున్న న్యాయవాధుల సం క్షేమం, హక్కుల సాధన కోసం తమ వంతు కృషి చేస్తామని బార్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కాసోజు యాదగిరి, జి.బందయ్య లు తెలిపారు. రాజేంద్రనగర్ బార్ అసోసియేషన్ పాలకవర్గ సభ్యులుగా ఎన్నికైన వారు శు క్రవారం బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరిం చిన వారిలో రాజేంద్రనగర్ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా మామిడి మదుసూదన్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి కె. జ్ఞానేశ్వర చారి, కోశాధికారి వి.లక్ష్మయ్య, మహిళ కార్యదర్శి ఆర్ అనిత, స్పోర్ట్స్, సాంస్కృతిక కార్యదర్శి కిరణకుమార్, లైబ్రేరియన్ అమృత్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు ఎస్. బాగేందర్ సింగ్, తమ్మళి యశ్వంత్, డి.రాజు, ఆర్. రమేశ్, మహేంధర్ రెడ్డి లు ఉన్నారు.



అవగాహన ఒప్పందాలను మార్చుకుంటున్న అధికారులు

## ఐఐఓఆర్, కర్నూల్ సీడ్స్ సంస్థల మధ్య అవగాహన ఒప్పందం

బుద్వేల్, ఏప్రిల్ 4(ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్లోని భారతీయ నూనె గింజల పరిశోధన సంస్థ (ఐఐఓఆర్) శు క్రవారం కర్నూల్ సీడ్స్ ప్రైవేటు లిమిటెడ్ తో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. రాజేంద్రనగర్ లో జరిగిన ఈ కార్యక్రమంలో ఐఐఓఆర్ డైరెక్టర్ డాక్టర్ ఆర్ కే మాథూర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. సీనియర్ ఆముదం బ్రీడర్ డాక్టర్ టి.మం జునాథ్ 2021లో ఐఐఓఆర్ ద్వారా ఐసీహెచ్ 5 హైబ్రిడ్ అముదం రకాన్ని విడుదల చేశారు. ఈ సంకర రకం అధిక బెట్ట పరిస్థితులలో కూడా ఎకరాకు 5నుంచి ఆరు క్వింటాళ్లకు తగ్గకుండ దిగుబడి నిస్తుంది. వర్షాధార సాగులో పరిస్థితులు అనుకూలంగా ఉన్నప్పుడు ఎకరాకు 10 నుం చి 12 క్వింటాళ్ల వరకు కూడా దిగుబడి అందిస్తుంది. బయోపాలిమర్ అధారిత విత్తన శుద్ధి సాంకే తికత అనేది విత్తన రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చే సామర్థ్యం ఉన్న ఒక వినూత్న అవిష్కరణ. ఈ సాంకేతిక వల్ల విత్తనం మొదటి నెలలో మొక్క అభివృద్ధి అధికంగా ఉండటమే కాకుండ 20శాతం అధిక దిగుబడికి కూడా దోహదం చేస్తుంది. అంతేకాకుండ బయో పాలిమర్ ఆధారిత విత్తన శుద్ధి సాంకేతిక ద్వారా జీవ ఆధారిత ఎరువులు, జీవ నియంత్రిక కారకాలు క్రిమి సంహారిక మందులు వంటి ఇతర పంట కారకాలను కూడా మొక్కలకు అం దజేయవచ్చు. ఈ సందర్భంగా ఐసీహెచ్ 5 అముదం విత్తనోత్పత్తికి సంబందించిన సాం కేతికతను, బయో పాలిమర్ ఆధారిత విత్తన శుద్ధి సాంకేతికతలను కర్నూల్ సీడ్స్ ప్రైవేటు లిమిటెడ్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ పి.శ్రీనివాసరావు తో ఐుఓఆర్ నిర్దేశకులు డాక్టర్ ఆర్కే మాధూర్ ఆధ్వర్యంలో సాంకేతికత బదలాయింపు ఒప్పందం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు ఐటీఎం పీఐ డాక్టర్ ఆర్ డీ ప్రసాద్, ఇతర శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి ఏప్రిల్ 15 నుంచి 17 వరకు మండల ధర్నాలు

### 21న చలో మంచిర్యాల జిల్లా కలెక్టరేట్ కి సిపిఎం మంచిర్యాల జిల్లా కమిటి పిలుపు

చెన్నూర్, ఏప్రిల్ 04. (ప్రభాత ఉదయం) కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మరియు జిల్లాలో నెలకొన్న స్థానిక సమస్యల పరిష్కరానికై సిపిఎం పోరుబాట చెయ్యడం జరుగుతుందని పైళ్ల ఆశయ్య సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు, సంకె రవి జిల్లా కార్యదర్శి ఈ రోజు చెన్నూర్ లొ ప్రకటించడం జరిగింది. సిపిఎం పార్టీ స్థానిక ప్రజా సమస్యలు, ఆరు గ్యారంటీల అమలు, కేంద్ర ప్రభుత్వ ఇచ్చిన హామీలు అమలుకై చేయాలనీ తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిరసన చేయాలని పార్టీ పిలుపునిచ్చింది. మూడవసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ పథకం కూలీల పొట్టలు కొట్టడడం కోసం నిధులు తగ్గించడం జరిగింది. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీ లు అమలు చెయ్యడం లేదని కేవలం మాటలకే పరిమితం అయింది. కనీసం స్థానికంగా ప్రజలు మంచి నీళ్లు లేక అల్లాడుతున్నారు. దోమల నిర్మూలన చేసే దిక్కెలేదు. ప్రభుత్వ భూములు వెల ఎకరాలున్న వాటిని పేదలకు పంచాడం లేదు. మురికి కాలువలు, రోడ్లు లేని గ్రామాలు నేటికీ ఉన్నాయి. ఈ




సమస్యలు పరిష్కరానీకై ఏప్రిల్ 15నుండి 17 వరకు తాసిల్దార్ కార్యాలయం ముందు, నిరసన, ధర్నాలు ఏప్రిల్ 21చలో మంచిర్యాల జిల్లా కలెక్టరేట్ జయప్రదం చేయాలని జిల్లా ప్రజలకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో బొడెంకి చందు,కనికరపు అశోక్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, సామాల ఉమారాణి, కొండ గొర్ల లింగన్న, దుంపల రంజిత్ కుమార్, సమ్మక్క రమాదేవి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.


ఓల్డ్ కర్నూల్ రోడ్డులో సహాయక చర్యలు పరిశీలిస్తున్న డిప్యూటీ కమిషనర్ కె రవికుమార్

## సహాయక చర్యలు

బుద్వేల్, ఏప్రిల్ 4(ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ సర్కిల్ లో గురువారం కురిసిన వర్షానికి నీళ్లతో నిండిన ప్రాంతాలను, బురద మయంగా ఉన్న ప్రాంతాలను గురువారం ఉదయం రాజేం ద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కె. రవి కుమార్ పరిశీలించారు. ఆ ప్రాంతాలను శుభ్రం చేరు ంచారు. పాత కర్నూల్ రోడ్డు మార్గంలో ఉన్న రైల్వే అండర్ పాస్లో నీరు నిలచి బురదగా ఉన్న ప్రాంతాలను శుభ్రం చేయించారు. చింతల్మెట్, ఉప్పర్పల్లి 191 పిల్లర్, ఆరాంఘర్ రైల్వే బ్రిడ్జి తదితర ప్రాంతాలలో సైతం సహయక చర్యలు చేపట్టారు.


ఆత్మ హత్య చేసుకున్న మహ్మద్ యూసఫ్

## అనుమానస్పద స్థితిలో ఓ వ్యక్తి ఆత్మహత్య

బుద్వేల్, ఏప్రిల్ 4(ప్రభాత ఉదయం): అనుమానస్పద స్థితిలో శుక్రవారం మద్యాహ్నం ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాలు ఈ విదంగా ఉన్నాయి. రాజేంద్రనగర్ లోని పీవీ నర్సిం హ్మారావు పశువైద్య విశ్వవిద్యాలయం రాజేంద్రనగర్ పశు వైద్య కళాశాలలో మహ్మద్ యూసుఫ్ (53) టైం స్కేల్ ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. పశు వైద్య కళాశాల సమీపంలోని హనుమాన్ దేవాలయం పక్కన ఉండే క్వార్టర్స్ లో నివాసం ఉంటాడు. శుక్రవారం ఆయనకు వీక్లీ హాఫ్ ఉం డటంతో ఇంటి వద్దనే ఉన్నాడు. మద్యాహ్నం 4 గంటల సమయంలో వర్క్ షాప్ గేటు కు తాడు తో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. గమనించిన స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించగా వారు రాజేంద్రనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సంఘటనా స్థలానికి చేరుకున్న రాజేంద్రనగర్ పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. పోస్టు మార్టం నిమిత్త ం మృతదేహాన్ని ఉస్మానియా మార్చురీకి తరలించారు. కేసు దర్యాప్తు లో ఉంది.



## హెచ్చరికా బోర్డు మరోసారి
# మాయం చేసే కుట్ర

**ప్రభుత్వ స్థల ఆక్రమణకు అక్రమార్కుల యత్నం**

**హెచ్చరికా బోర్డు తొలగించే ప్రయత్నం చేస్తున్న అసలు దొంగలు ఎవరో..**

**80 లక్షల డీల్ లో అధికారుల పాత్ర నిజమేనా.?**

**ఎమ్మార్వో పోలీసుల తీరుపై అనుమానాలు.**

చెన్నూర్, ఏప్రిల్ 04. (ప్రభాత ఉదయం): గత పదేళ్ల క్రితం జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం ప్రతిపాదించిన చెన్నూర్ పట్టణ శివారులో గల ప్రభుత్వ స్థలంలో ఇటీవలే చెన్నూరు రెవెన్యూ అధికారులు ఏర్పాటు చేసిన హెచ్చరికా బోర్డును ఓ దుండగుడు మరోమారు తొలిగించే ప్రయత్నం చేసాడు. గత నెల రోజుల క్రితమే ప్రభుత్వ స్థలంలో ఏర్పాటు చేసిన హెచ్చరికా బోర్డు రాత్రికి రాత్రే కొందరు దుండగులు మాయం చేయగా చెన్నూర్ ఎమ్మార్వో పోలీసులకు పిర్యాదు చేసినా పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిచ్చింది. బోర్డు మాయం చేసిన వ్యక్తులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై గత సీఐ రవీందర్ ను ప్రశ్నించగా, చెన్నూరు ఎమ్మార్వో తూతు మంత్రంగా పిర్యాదు చేసి, నామమాత్రపు ఎంక్వయిరీ మాత్రమే చేయమని చెప్పినట్లుగా అప్పటి సీఐ రవీందర్ పేర్కొన్నారు. నేడు కూడా అట్టి స్థలాన్ని ఆక్రమించే ప్రయత్నంగా బోర్డు తొలగించే ప్రయత్నం చేయడంపై చెన్నూరు అధికారుల తీరుపై మరిన్ని అనుమానాలకు బలం చేకూరుతుంది. శనిగకుంట మత్తడి పేల్చివేత వ్యవహారానికి మళ్ళే విలేకరుల ఇళ్ల స్థలాల కోసం ప్రతిపాదించిన ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించేందుకు గానూ కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలతో పాటు ఆస్నాద్ గ్రామంలో విధులు నిర్వహించే ఓ ప్రభుత్వ ఉపాద్యాయుడు చేతులు కలిపి ప్రజల ఊహలకు అందని రీతిలో వ్యూహాలు రచిస్తునారు. అన్ని గుసగుసలు వినిపిస్తున్నవి. ప్రభుత్వ భూమిని రక్షించాల్సిన అధికార యంత్రాంగం, రాజకీయ నాయకుల వ్యూహాల్లో చిక్కుకుని మౌనంగా నిలిచిన పరిస్థితి తలెత్తింది. పట్టణ శివారులోని సర్వే నెం 863లో విలేకరుల ఇళ్ల స్థలాల కోసం ప్రతిపాదించిన ప్రభుత్వ భూమిలో కొన్ని రోజుల క్రితం చెన్నూరు తహసీల్దార్ మల్లిఖార్జున్ ప్రభుత్వ స్థలంగా గుర్తించి హెచ్చరికా బోర్డు ఏర్పాటు చేయగా, రాత్రికిరాత్రే కొందరు వ్యక్తులు మాయం చేయడం స్థానికంగా దుమారం లేపగా, తహసీల్దార్ మల్లిఖార్జున్ చెన్నూరు పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేశారు. అధికారికంగా ప్రభుత్వ భూమిగా గుర్తించి హెచ్చరికా బోర్డు ఏర్పాటు చేసినప్పటికీ, వారి హెచ్చరికను లెక్కచేయకుండా బోర్డు మాయం చేయడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అట్టి స్థలాన్ని ఆక్రమించే కుట్ర చేస్తున్న వ్యక్తులే బోర్డు మాయం వెనక అసలు సూత్రదారులు అనడానికి పలు ఆధారాలు ఉన్నప్పటికీ వారిపై నేటికీ చర్యలు తీసుకోకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రభుత్వ స్థల ఆక్రమణలో ఓ కారుతో పాటు 80 లక్షల డీల్ లో అధికారుల పాత్ర ఉందా అనుమానాలు రేకెస్తున్నాయి.

### అధికార యంత్రాంగమా నీవెక్కడ..?

ఆక్రమణకు ప్రయత్నిస్తున్నది ప్రభుత్వ స్థలం కాగా, జిల్లా స్థాయి అధికారులు సైతం స్పందించకపోవడం స్థానికంగా విమర్శలు తావిస్తున్నాయి. జిల్లా కేంద్రంలో అసలు అధికార యంత్రాంగం అనేది ఉందా అంటూ స్థానికులు అధికారుల తీరుపై దుమ్మెత్తి పోస్తున్నారు. హెచ్చరికా బోర్డు మాయం చేసినప్పటికీ స్థానిక ఎమ్మార్వో నిమ్మకు నీరెత్తనట్లుగా వ్యవహారిస్తుండగా, ప్రభుత్వ స్థల అక్రమణలో చేసుకున్న 80లక్షల డీల్ వెనక జిల్లా స్థాయి అధికారులకు సైతం భారీగానే ముడుపులు అందిన కారణంగానే ప్రభుత్వ స్థలం కబ్జా చేసే ప్రయత్నం చేస్తున్నప్పటికీ చూసి చూడనట్లు వ్యవహారిస్తున్నారని, పట్టణానికి చెందిన ఓ దళితుడి పేరున ఒప్పంద పత్రాలు రాసుకొని, అక్రమార్కులు ఏకంగా ఎనభై లక్షలకు డీల్ కుదుర్చుకున్నట్లు స్థానికంగా చర్చనీయం అవుతుందని, ఇప్పటికైనా ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించే కుట్ర పన్నుతూ హెచ్చరికా బోర్డులను మాయం చేసే కుట్ర పన్నుతున్న వ్యక్తులపై చర్యలు తీసుకొని అధికారుల నిజాయితీ నిరూపించాల్సిన అవసరం ఎంతైనా లేకపోలేదని, మరి ఈ సారైనా బోర్డు తొలగించే ప్రయత్నం చేసిన వ్యక్తుల పట్ల ఎలా వ్యవహారిస్తారో అంటూ స్థానికులు వేచి చూస్తున్నారు.



## ప్రజాపాలనలో ధనికులు, పేదలు
# అనే తేడాలేదు

**వెంకంపేట గ్రామంలో సన్న బియ్యం పథకం ప్రారంభించిన చెన్నూరు**

**నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ జాడీ రాజేందర్**

చెన్నూర్, ఏప్రిల్ 04. (ప్రభాత ఉదయం) ధనిక, పేదలు అనే తేడా సంపన్నులతో సరి సమానంగా సన్న బియ్యం తినే విధంగా సన్న బియ్యం అందించాలనే గొప్ప ఆలోచన చేసి, రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ అనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ బట్టి విక్రమార్క, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఉగాది పర్వదినం సందర్భంగా ఈ పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మంచిర్యాల జిల్లా చెన్నూరు నియోజకవర్గంలోని, వెంకంపేట గ్రామంలో శుక్రవారం రోజు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పథకాన్ని స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ జనరల్ సెక్రెటరీ జాడి రాజేందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇట్టి కార్యక్రమాన్ని పేద ప్రజలను దృష్టిలో ఉంచుకొని ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని సన్న బియ్యం పథకం కార్యక్రమాన్ని అమలు చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి అనుమల రేవంత్ రెడ్డికి, పౌరసరఫరా శాఖ మాత్యులు ఉత్తంకుమార్ రెడ్డికి, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామికి, పెద్దపల్లి ఎంపీ వంశీ కృష్ణ కి, ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో సతీష్ రెడ్డి, శేఖర్ రెడ్డి, జాడి చిన్నయ్య,శ్రవణ్, మోతె బాపు,లక్ష్మణ్ రెడ్డి, గోగు బాపు, వెంకటి, మల్లయ్య, పోచం, తిరుపతి మరియు గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇతర రాష్ట్రాల నుండి నకిలీ సీడ్స్‌ను రాకుండా చూడాలి







**రిపీట్ అఫెండర్స్ పై రౌడీ షీట్స్, సస్పెక్ట్ షీట్స్ ఓపెన్ చేయ్యాలి**

**రోడ్డు ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి , వాటి నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలి**

**జిల్లా పోలీస్ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో డిజీపీ “డాక్టర్ జితేందర్**

గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 4 (ప్రభాత ఉదయం)రాబోయే వర్ష కాలంలో ఇతర రాష్ట్రాల నుండి నకిలీ సీడ్స్ జిల్లా లోకి రాకుండా నియంత్రించాలని, రోడ్డు ప్రమాదాల నియంత్రణకు హై వే అథారిటీ , రవాణా శాఖ వారితో సమన్వయం చేసుకుంటూ ప్రివెంటివ్ చర్యలు చేపట్టాలని తెలంగాణ. రాష్ట్ర డెరైక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ జితేందర్ జిల్లా పోలీస్ అధికారులను ఆదేశించారు. ధరూర్ పోలీస్ స్టేషన్ నూతన భవనం కు శంకుస్థాపన చేసిన అనంతరం జోగులాంబ గద్వాల్ జిల్లా పోలీస్ అధికారులతో జిల్లా పోలీస్ కార్యాలయం లోని సమావేశ హాల్ నందు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పోలీసు యంత్రాంగంపై సమీక్ష జరిగింది. ఇందులో భాగంగా జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు జిల్లాలో శాంతి భద్రతల నిర్వహణ, ప్రాధాన్యమైన కేసులు, మరియు నేరాల పరిశీలన, ప్రజలకు అందించిన సేవలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ ప్రజెంటేషన్ లో జిల్లాలో ఎదుర్కొంటున్న ప్రత్యేక సవాళ్లు, వాటి పరిష్కార మార్గాలు, పోలీసు బలగాల ప్రదర్శించిన ప్రతిభలను ప్రస్తావించారు. డీజీపీ ప్రతి సర్కిల్ ఇన్స్పెక్టర్ (%జ×%) మరియు డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (%ఙూా%) లతో ప్రత్యేకంగా చర్చించారు. ముఖ్యమైన కేసుల వివరాలు, వాటి పురోగతి.నేరాల నివారణకు చేపట్టిన చర్యలు.శాంతి భద్రతల పరిరక్షణలో ఎదురవుతున్న సవాళు ..ప్రజలతో పోలీసుల సంబంధాల మెరుగుదల.ప్రతి అధికారి నుండి స్థానిక స్థాయి సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారాలకు మార్గదర్శకాలు అందించారు.ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ... రాబోయే వర్షాకాలంలో సరిహద్దు రాష్ట్రాల నుండి నకిలీ సీడ్స్ రాకుండా పకడ్బందీ చర్యలు చేపట్టి నియంత్రించాలని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు హై వే అథారిటీ, రవాణ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన చోట తగిన ఏర్పాట్లు చేయించి రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి కృషి చెయ్యాలని అన్నారు. రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ నియమాల పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఏదైనా నేరం జరిగాక చర్యలు తీసుకునే కంటే జరుగక ముందే ముందస్తు సమాచారం తో నేరాలను ప్రివెంటివ్ చెయ్యాలని, తరచు ప్రాపర్టీ నేరాలకు పాల్పడే వారిపై రౌడీ షీట్స్, సస్పెక్ట్ షీట్స్ ఓపెన్ చేయలని అలాగే జిల్లా లో ఉన్న రౌడి షీటర్స్ పై నిరంతర నిఘా ఉండాలనీ అన్నారు. జిల్లా లో ప్రాపర్టీ నేరాలు జరగకుండా చూడటం తో పాటు జిల్లా కు చెందినా వారు ఇతర జిల్లాల్లో నేరాలు చెయ్యకుండా చూడాలని అన్నారు.ప్రజలతో నేరుగా సంబంధాలను మెరుగుపరచడం. నేరాల పరిశోధనను సత్వరంగా పూర్తి చేయడం.ఆధునిక టెక్నాలజీ వినియోగంతో సేవలను వేగవంతం చేయడం ద్వారా పోలీస్ శాఖను మరింత పారదర్శకంగా మార్చేందుకు శ్రమించాలని అన్నారు. పోలీస్ వెల్ఫేర్ పై ప్రత్యేక దృష్టి పెట్టి ఆరోగ్య భద్రత, ఇతర వాటిలో సమస్యలు లేకుండా చూడటం జరుగుతుందని అన్నారు. పోలీసు అధికారులకు ప్రోత్సాహం అందిస్తూ, కఠిన పరిస్థితుల్లోనూ పట్టుదలగా పని చేయాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో తెలంగాణ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఏం.రమేష్ మల్టీ జోన్-%××% ఐజి శ్రీ వి. సత్యనారాయణ , జోగులాంబ జోన్-7 %ణ×+% ఎల్.ఏస్.చౌహన్, జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు ఐపీఎస్. డి.ఎస్పి వై మొగులయ్య, సాయుధ దళ డి.ఎస్పి నరేందర్ రావు, కార్యాలయ ఏ.ఒ .సతీష్ కుమార్, జిల్లా లోని సీఐ లు రవి బాబు , టంగుటూరి శ్రీను, టాటా బాబు, నాగేశ్వర్ రెడ్డి, అర్.ఐ లు, వెంకటేష్, హరీఫ్ , జిల్లా లోని అందరు ఎస్సై లు, పాల్గొన్నారు.

## శ్రీ జోగులాంబ ఆలయం పర్యాటక అభివృద్ధికి
# ప్రణాళికను రూపొందించాలి

గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 4(ప్రభాత ఉదయం) శ్రీజోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవస్థానాన్ని భక్తులకు సౌకర్యవంతంగా,పర్యాటక అభివృద్ధికి అనుకూలంగా తీర్చిదిద్దేందుకు సమగ్ర ప్రణాళికను రూపొందించి అమలు చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం అలంపూర్ లోని జోగులాంబ దేవస్థానం అభివృద్ధి కోసం కమిటీ సభ్యులతో కలిసి ఆలయ అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలంపూర్ పరిధిలోని పలు ముఖ్య ప్రాంతాలను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవస్థానాన్ని భక్తులకు ఆధునిక సౌకర్యాలతో పాటు, పర్యాటకంగా అభివృద్ధి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవస్థానానికి దిశా నిర్దేశకంగా ఏర్పాటు చేసిన బోర్డులను ఇటిక్యాల క్రాస్ రోడ్, మనోపాడ్, అలంపూర్ క్రాస్ రోడ్, అలంపూర్ ఫ్లైఓవర్ వద్ద పరిశీలించారు. ఈ బోర్డులను మరింత ఆకర్షణీయంగా, సృజనాత్మకంగా పునఃరూపకల్పన చేయాలన్నారు. హైదరాబాద్ నుంచి ఎర్రవల్లి, ఎర్రవల్లి నుంచి అలంపూర్ జాతీయ రహదారి మార్గంలో కీలక ప్రదేశాల్లో దిశానిర్దేశక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు.ఈ ప్రదేశాల్లో ఆకర్షణీయంగా ల్యాండ్ స్కేపింగ్ చేయడంతో పాటు,దేవస్థానం చరిత్రను ప్రతిబింబించే విధంగా ఉండాలని,స్పష్టమైన పెద్ద అక్షరాలతో సమాచార బోర్డులు ఏర్పాటు చేయాలని అన్నారు.రహదారి మార్గాన్ని భక్తులకు ప్రత్యేక అనుభూతిని కలిగించేలా తీర్చిదిద్దాలన్నారు. అలంపూర్ క్రాస్ రోడ్ వద్ద అండర్‌పాస్ ఫ్లైఓవర్‌ను పరిశీలించి,ఆలయ సంస్కృతి, చరిత్రను ప్రతిబింబించే చిత్రలేఖనాలు, పెయింటింగ్ పనులు చేపట్టాలని సూచించారు. భక్తుల సౌకర్యార్థం పార్కింగ్ ఇతర సదుపాయాలు కల్పించేందుకు అక్కడే ఉన్న 20 ఎకరాల ప్రభుత్వ సీలింగ్ భూమిని పరిశీలించారు. రహదారి పక్కన అవెన్యూ ప్లాంటేషన్ చేపట్టాలని ఆర్ అండ్ బి శాఖను ఆదేశించారు. భవిష్యత్తులో ఈ స్థలాన్ని పర్యాటక సమాచారం కేంద్రంగా అభివృద్ధి పరిచేందుకు ప్లాంటేషన్, పారిశుద్ధ్య,పబ్లిక్ టాయిలెట్లు వంటి సౌకర్యాలతో అభివృద్ధి చేయాలని సూచించారు. అలంపూర్ రైల్వే గేట్ వద్ద నిర్మాణంలో ఉన్న ఆలయ అర్చ్‌ను



పరిశీలించి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పాపనాశి ఆలయాన్ని సందర్శించి పూజ నిర్వహించారు. ఆలయ పరిసరాలను ఆకర్షణీయంగా అభివృద్ధి చేసి, ప్రధాన కూడలిలో దిశానిర్దేశక బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. సంగమేశ్వర ఆలయాన్ని సందర్శించి, పచ్చదనం పెంపుదల, పారిశుధ్యానికి చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. ఆలయానికి వెళ్లే రహదారి అభివృద్ధి చేయడంతో పాటు, పచ్చదన సంరక్షణ కోసం నీటి సరఫరా ఏర్పాటు చేయాలని సూచించారు. ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం పార్కింగ్ ఏర్పాట్లకు అనుకూలంగా ఉండే స్థలాన్ని పరిశీలించారు. జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవస్థానం ప్రవేశ ద్వారాన్ని మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు పచ్చదనాన్ని పెంపొందించాలన్నారు. భక్తులకు పరిశుభ్రమైన వాతావరణం అందించేందుకు ఆలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, పార్కింగ్ ప్రదేశాన్ని చక్కగా నిర్వహించి క్రమంగా శుభ్రపరచాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ,నర్సింగ రావు, ఆర్డీవో శ్రీనివాసరావు, దేవాలయ చైర్మన్ నాగేశ్వర్, దేవదాయ శాఖ రీజినల్ జాయింట్ కమిషనర్ రామకృష్ణ రావు, ఆర్కిటెక్టు సూర్య నారాయణ మూర్తి, శ్రీ లేఖ,కేంద్ర పురావస్తు శాఖ అధికారి రోహిణి పాండే,ఏడీ ఆర్కియాలజీ నాగలక్ష్మి,ఈ.ఓ పురేందర్,డిపిఓ నాగేంద్రం, తహసీల్దార్లు ప్రభాకర్,మంజుల, మున్సిపల్ కమిషనర్ చంద్ర శేఖర్ రావు,ఇరిగేషన్ ఈఈ శ్రీనివాస రావు, ఆర్ అండ్ బి ఈ.ఈ.కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## ధరూర్ పోలీస్ స్టేషన్ నూతన భవనానికి భూమి పూజ చేసిన డాక్టర్ జితేందర్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్,తెలంగాణ





గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 4(ప్రభాత ఉదయం) అత్యాధునిక హంగులతో ధరూర్ మండల పోలీస్ స్టేషన్ నూతన బిల్డింగ్ నిర్మాణం ను త్వరలో పూర్తి చేసి ప్రజా సేవల నిమిత్తం అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ తెలంగాణ డాక్టర్ జితేందర్ అన్నారు. ధరూర్ పోలీస్ స్టేషన్ నూతన భవన నిర్మాణానికి శుక్రవారం డీజీపీతోపాటు పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గురునాథ్ రెడ్డి, గద్వాల్ ఎం.ఎల్.ఏ బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, పోలీస్ హౌసింగ్ కార్పోరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ శఏం.రమేష్, మల్టీ జోన్ -%××% ఐజిపి వి.సత్యనారాయణ, జోగులాంబ జోన్ - 7 డి . ఐ.జి ఎల్. ఎస్. చౌహాన్, జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఇ.ఇ వై.బి.శ్రీనివాసరావు తో కలిసి భూమి పూజ నిర్వహించి శంకుస్థాపన శిల పలకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ అత్యాధునిక హంగులతో ధరూర్ మండల కేంద్రం లో పోలీస్ స్టేషన్ నూతన భవనాన్ని రూ.2 కోట్ల 65 లక్షలతో నిర్మించడం జరుగుతుందని అందుకు సంబంధించి నేడు భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ప్రజలందరికీ పోలీస్ స్టేషన్ అందుబాటులో ఉండి పారదర్శకంగా సత్వర సేవలు అందించేలా పోలీస్ శాఖ కృషి చేస్తుందని అన్నారు.

### గద్వాల ఎమ్మెల్యే మాట్లాడుతూ .....

ధరూర్ మండలం కేంద్రంలో నూతన పోలీస్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన చెయ్యడం అభినందనీయం అని, ధరూర్ మండల ప్రజల 30 ఏళ్ల కల నెరవేర బోతుందని, పోలీస్ స్టేషన్ వెళ్లాలంటే డ్యాం దగ్గరికి వెళ్ళవలసిన పరిస్థితి ఉండేది కానీ నేటితో ఆ సమస్యను పరిష్కరించడం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ నిర్మాణంకు భూమి పూజ చేయడం జరిగిందని, త్వరలోనే ప్రజలకు అందుబాటులో పోలీస్ స్టేషన్ ఏర్పాటు కావడం జరుగుతుందని తెలిపారు. అదే విధంగా పెరుగుతున్న జనాభాను దృష్టిలో ఉంచుకొని గద్వాల్ టౌన్ లో మరో పోలీస్ స్టేషన్ ఏర్పాటు, ట్రాపిక్ పోలీస్ స్టేషన్, కేటి దొడ్డి పోలీస్ స్టేషన్ నిర్మాణం మరియు సర్కిల్ కార్యాలయాన్ని అప్ గ్రేడ్ చెయ్యడం గురించి ఎమ్మెల్యే డీజీపికి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో డి.ఎస్పి వై. మొగిలయ్య, మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంతు, గద్వాల్ సిఐ టంగుటూరి శ్రీను, ధరూర్ ఎస్సై శ్రీహరి, హౌసింగ్ కార్పొరేషన్ ఏ.ఈ అనీల్ శాస్త్రి, ఆయా పోలీస్ స్టేషన్ ల ఎస్సై లు పాల్గొన్నారు.



## యువత క్రీడా స్ఫూర్తితో జీవితంలో అన్ని రంగాల్లోనూ రాణించాలి


**దిన్నె రఘునాథ్ రెడ్డి, గంజిపేట రాజు**

గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 4(ప్రభాత ఉదయం) యువత క్రీడా స్ఫూర్తితో జీవితంలో అన్ని రంగాల్లోనూ రాణించాలని దిన్నే రఘునాథ్ రెడ్డి అన్నారు. శుక్రవారం గద్వాల పట్టణంలోని ఇండోర్ స్టేడియంలో “గద్వాల టెన్నిస్ ఇన్విటేషన్ క్రికెట్ టోర్నమెంట్లో బాగంగా మూడో రోజు ప్రారంభోత్సవం మొదటి మ్యాచ్ లక్ష్మీ వెంకటేశ్వర ట్రాన్స్పోర్ట్ %జం% స్టార్ లక్కీ మద్య జరుగుతున్న ఆటను ప్రారంబించి క్రికెట్ క్రీడాకారులను పరిచయం చేసుకుని టాస్ వేసి క్రీడలను దీన్నే రఘునాథ్ రెడ్డి, గంజిపేట రాజు లు ప్రారంభించారు. గద్వాల టెన్నిస్ ఇన్వెటేషన్ టోర్నమెంట్ కి టిటీ షర్ట్స్ స్పాన్సర్స్ అందించారు.

దీన్నే రఘునాథ్ రెడ్డి గంజిపేట రాజు లు క్రీడాకారులు శాలువాతో తో సత్కరించారు.

దీన్నే రఘునాథ్ రెడ్డి ,గంజిపేట రాజు మాట్లాడుతూ... ప్రస్తుతం కాలంలో విద్యతో పాటు క్రీడా రంగానికి కూడా ప్రాధాన్యత ఇవ్వాలని క్రీడలకు పూర్వవైభవం తీసుకురావాలని గ్రామంలో ,పట్టణలలో విద్యార్థులు, యువకులు విద్యతో పాటు క్రీడా రంగాల్లో కూడా నైపుణ్యత పొంది ఉండాలి.క్రీడల్లో ఆడడం వల్ల మంచి ఆరోగ్యం,ఏకాగ్రత,మరియు శారీరక దృఢత్వం లభించును.క్రీడల్లో గ్రామస్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు మంచి ప్రతిభను ప్రదర్శించి మీ తల్లిదండ్రులకు గ్రామానికి గద్వాల ప్రాంతానికి మంచి పేరు వచ్చే విధంగా కృషి చేయాలి అని తెలిపారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమే ఓడిపోయిన నిరుత్సాహం పడకూడదు గెలిచిన అని గర్వపడదు స్నేహపూర్వకంగా క్రీడలను ఆడాలి ఓడిపోయిన ఓటమి విజయానికి నాందిగా భావించాలి అని పేర్కొన్నారు.

## మాజీ ఉప ప్రధాని, దివంగత బాబు జగ్జీవన్ రాం



నేడు స్వాతంత్ర్య సమర యోధుడు , మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రాం జయంతి కార్యక్రమం నిర్వహించనున్నట్లు బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరని సదానందం తెలిపారు. బుద్వేల్ చౌరస్తాలో ఉదయం 8:30 గంటలకు కార్యక్రమం ఉంటుందన్నారు. రాష్ట్ర నాయకులు,జిల్లా నాయకులు, డివిజన్ నాయకులు,సీనియర్ నాయకులు,మోర్చా ల నాయకులు, శక్తి కేంద్ర ఇంఛార్జిలు,బూత్ అధ్యక్షులు,అందరూ తప్పనిసరిగా రావాలన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. “RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608